ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 9 | మే | 2024 | పేజీలు : 6



## పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ ప్రియాంక



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 8, ప్రజాజ్యోతి:**

జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఎంపీ ఓలు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ, పోలింగ్ కేంద్రాలు నిర్వహించుచున్న గ్రామ సెక్రెటరీలతో బుధవారం జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద టెంటు, మంచినీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ సౌకర్యం విధిగా ఏర్పాటు చేయాలని అందరూ ఎంపీడీవోలను, ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఇంకా పురో గతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పూర్తి చేసి ఓటర్లు ఎటువంటి ఇబ్బంది కలగకుండా

మిగతా 2 లో..

# ఎలక్ట్రికల్ షాపుల... దోపిడీ...



- బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ సామాగ్రి విక్రయాలు
- నాణ్యతలేని సరుకు అమ్ముతున్న వైనం..
- ఢిల్లీ నుండి సెకండ్ క్వాలిటీ వస్తువుల దిగుమతి
- రహస్య గోదాముల్లో నాసిరకం సామాగ్రి తయారీ
- నష్టపోతున్న వినియోగదారులు.. జీఎస్టీ కట్టని వ్యాపారులు..

గృహ ఉపకరణాలకు ఉపయోగించే వస్తువులలో నాణ్యత కరువైంది. నూతనంగా నిర్మాణం చేసుకునే ఇంటికి ఎలక్ట్రికల్ పరికరాలు ప్రధానం. లక్షలు పెట్టి ఇల్లు నిర్మించుకునే యజమాని ఇంటికి నాణ్యత గల ఎలక్ట్రికల్ వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. ప్రజల అవసరాలనే ఆదాయ వనరుగా మార్చుకున్న ఎలక్ట్రికల్ మాఫియా కేటుగాళ్లు ధనార్జనే పరమావధిగా ఎలక్ట్రికల్ షాపుల యాజమానులు బ్రాండెడ్ కంపెనీల పేరుతో మాయ చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. నకిలీ సామాగ్రిని వినియోగదారులకు అంటగడుతు లక్షల్లో దోపిడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరహా కేటుగాళ్ళ వలన అటు బ్రాండెండ్ సంస్థలకు, ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇటువంటి మోసపూరిత అమ్మకాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

2 లో

■ మణుగూరు, ప్రజాజ్యోతి

# బె(ండు)ల్టు తీస్తున్న యువ ఎస్సైలు









**భద్రాచలం, మే 8, ప్రజాజ్యోతి:**

ఎన్నికల కోడ్ అమలులో ఉండగా అక్రమ మద్యం వ్యాపారం కొనసాగిస్తున్న బెల్ట్ షాపులపై మరియు నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని నిల్వచేసి అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై భద్రాచలం పట్టణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ మరియు భద్రాచలం ఏ ఎస్ పి పారితోజ్ పంకజ్ ఐపీఎస్‌ల ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ యువ ఎస్సైలు విజయలక్ష్మి మరియు పి.వి.ఎన్.రావులు అక్రమ మద్యం వ్యాపారస్తులపై వరుస దాడులు చేపట్టి బెల్టు షాపుల బెండు తీస్తున్నారు. భద్రాచలం పట్టణంలో ఏరులై పారుతున్న అక్రమ మద్యాన్ని నిరోధించాల్సిన బాధ్యత కలిగిన ఎక్సైజ్ శాఖ అధికారులు సిండికేట్ వ్యాపారస్తులకు అండగా ఉంటూ, ఇక్కడ జరిగే సిండికేట్ దందాని చూసి చూడనట్టు వ్యవహరిస్తు న్నారు. అని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఎన్నికల విధుల్లో భాగంగా పట్టణ పోలీసులు బెల్ట్ షాపులను మరియు అక్రమ మద్యాన్ని నిల్వచేసి అధిక రేట్లకు అమ్మే వారిపై గట్టి నిఘాని ఏర్పాటు చేసుకుని, వరుస దాడులతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడంతో ఇటు పట్టణవాసుల నుంచి మరియు ఉన్నతాధికారుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ రాజకీయ పార్టీలు అక్రమ మద్యం ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున, తద్వారా ఎన్నికలు సజావుగా సాగే అవకాశం లేనందున జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగానే ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్న భద్రాచలం పట్టణ యువ ఎస్సైలు విజయలక్ష్మి మరియు పివిఎన్ రావు లపై పట్టణవాసులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ఎలక్ట్రికల్ షాపుల దోపిడి..

మణుగూరు, మే 8, ప్రజాజ్యోతి

ధనార్జనే పరమావధిగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారు చేసిన 10 రూపాయలు విలువ చేసే వస్తువును 50 రూపాయల వరకు అమ్మేస్తూ జేబులు నింపుకుంటున్నారు. బ్రాండెడ్ కంపెనీ లైన ఫిలిప్స్, గోల్డ్ మెడల్, నపడా, ఆశీర్వాద్, టబ్లో వంటి వస్తువుల స్థానంలో నకిలీ సామాగ్రిని వినియోగదారులకు అంటగడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దేశ రాజధాని నుండి ఓ దళారీ వ్యవస్థ మణుగూరు మార్కెట్ కు ఈ నకిలీ సరుకులతో పాటు బ్రాండెడ్ కంపెనీల ముద్రగల కార్డ్ బోర్డులను తీసుకువచ్చి వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. సుందరయ్య నగర్, భగత్ సింగ్ నగర్, ఆదర్శనగర్ ప్రాంతాలలో రహస్య గోదాములు ఏర్పాటు చేసుకొని కొందరి ఎలక్ట్రిషన్స్ సహాయంతో నకిలీ వస్తువులను తయారు చేస్తూ బ్రాండెడ్ కంపెనీల పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంటి అవసరాల కోసం ఉపయోగించే స్విచ్ బోర్డు నుండి ఫ్యాన్లు, లైట్స్, కంప్యూటర్ కీబోర్డ్, హెూమ్ థియేటర్స్, పెన్ డ్రైవ్స్, కూలర్స్, మోటార్స్ వంటి వస్తువుల వరకు అంత సెకండ్ క్వాలిటీ వస్తువులేనని సమాచారం.



### దోపిడీ ధ్యేయంగా వ్యాపారాలు..

ఎలక్ట్రికల్ షాపుల వ్యాపారులంతా సిండికేట్ గా మారి అక్రమార్జనే ధ్యేయంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారు లకు పట్టుబడ్డ అదే తరహా దందా కొనసాగిస్తున్నారు. వినియోగదారు లు నిత్యం నాసిరకపు వస్తువు లను కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతు న్నారు. పట్టణంలో పదుల సంఖ్యలో షాపులు ఉన్నప్పటికీ ప్రతిచోట ప్రజలు మోసపోతూనే ఉన్నారు. ప్రతి వస్తువుకి వన్ ఇయర్ వారంటీ అని చెబుతూ అంటగడుతున్నారు. పది రూపాయల వస్తువు నుండి వేల రూపాయలు విలువ చేసే వస్తువుల వరకు అంతా నాసిరకపు సరుకులే వీరి షాపుల్లో దర్శనమిస్తుంటాయి. వినియోగదారులు జీఎస్టీ కి సంబంధించిన బిల్లులు ఇవ్వమంటే వస్తువుపై రేటు తగ్గించాము కాబట్టి ఆ బిల్లు ఇవ్వలేమంటూ తప్పించుకుం టున్నట్లు సమాచారం. ఇదంతా ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిపోవడమే తప్ప వీరి అక్రమ వ్యాపారాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

### జోర్దార్‌గా జీరో జీఎస్టీ దందా..

దోచుకున్నోడికి దోచుకున్నంత మహదేవ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఎలక్ట్రికల్ మాఫియా వ్యాపారస్తులు. గూడ్స్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ) మంగళం పాడి జోర్దార్‌గా జీరో వ్యాపారం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను చెల్లించకుండా వినియోగదారుల జేబులు కొల్లగొడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. నిత్యం లక్షల్లో వ్యాపారాలు నిర్వహిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నప్పటికీ వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఇప్పటివరకు తనిఖీలు చేసిన సందర్భాలు లేవు. దీంతో ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తూ ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారు. వీరి షాపులో అమ్ముతున్న ప్రతి వస్తువుపై జీఎస్టీ బిల్లు ఇవ్వాల్సి ఉంటుంది కానీ షాప్ బిల్ బుక్ పైనే వస్తువు ధర రాసిచ్చి ఇదే బిల్ అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను ఎగవేతలు ఇప్పటికి కొన్ని కోట్ల రూపాయలు దాటి ఉంటాయి. ఇంతటి అక్రమ వ్యాపారం జరుగుతున్నప్పటికీ అధికారులు అటువైపుగా చూడకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ ప్రియాంక

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని అన్ని పనులను పూర్తి చేసి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రిపేర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో చేపట్టాలని, తాత్కాలిక మరమ్మత్తులు చేయరాదని హెచ్చరించారు. ఎన్ఆర్ఈజీఎస్ వర్క్స్ జరుగుతున్న చోట చెరువుల నుండి సారవంతమైన మట్టిని రైతుల పొలాలలో ఉపయోగించుకొనుటకు వారి సొంత ఖర్చులపై మట్టి తీసుకు వెళ్లలని అట్టి రవాణాకు గ్రామ కార్యదర్శి ఎక్కడ నుంచి మట్టి తీసి వెళుతున్నారు. ఎక్కడికి తీసుకెళ్తున్నారు అనే విషయం రసీదు ద్వారా తెలియజేస్తూ పంపాలని ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా ట్రాక్టరు మట్టి రవాణా అక్రమ మార్గం ద్వారా జరుగుతున్నది అని పట్టుపడితే దానికి పంచాయితీ కార్యదర్శి పూర్తి బాధ్యతలు వహించవలసి ఉంటుందని, అతనిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే చోట ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని, ప్రచారం చేయడానికి వచ్చిన పార్టీ కార్యకర్తలను అనుమతించరాదని పనులు పూర్తయ్యాక సాయంత్రం సమయంలో ప్రచారం నిర్వహించవలసిందిగా వారిని కోరాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది అందరూ విధిగా ఎన్నికల నియామవళి ఆచరించి విధులు చేయాలని పోలింగ్ అనంతరం జూన్ 5 వరకు ఎన్నికల నియమావళి ఉన్నందున అందరూ జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి పాల్గొన్నారు.




## వేసవిలో శరీరానికి నేస్తాలు

# డిటాక్స్ పానీయాలు

మండే వేసవిలో ఉష్ణ తాపాన్ని తగ్గించుకునేందుకు శరీరం పునరుత్తేజమయ్యేందుకు ఎన్నో పానీయాలు తీసుకుంటాం. అయితే డీటాక్స్ పానీయాలు శరీరంలో వ్యర్థాలను తొలగించి జీర్ణక్రియను సాఫీగా చేసేందుకు ఉపకరిస్తాయి. డీటాక్స్ డ్రింక్స్ మన దాహార్తిని తీర్చడంతో పాటు ఉక్కపోతతో చెమటల కారణంగా కోల్పోయిన పోషకాలు, లవణాలు సహా అత్యవసర పోషకాలను భర్తీ చేస్తాయి. డీటాక్స్ డ్రింక్స్‌ను అధికంగా తీసుకునేవారికి సమ్మర్‌లో ఈ బెస్ట్ డ్రింక్ మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డిజిటల్ క్రియేటర్ ఏన్షియంట్ డిగిన్ మెరుగైన జీర్ణక్రియ కోసం బీట్రూట్, జింజర్ డీటాక్స్ డ్రింక్ రెసిపీని ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. బీట్రూట్, అల్లం, పసుపు, బ్లాక్ పెప్పర్‌తో ఈ డ్రింక్‌ను తయారుచేసుకునే విధానాన్ని వివరిస్తూ వీడియోను పోస్ట్ చేశారు. ఈ డీటాక్స్ డ్రింక్ జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు యాంటీ ఇన్‌ఫ్లమేషన్ గుణాలతో పాటు యాంటీఆక్సిడెంట్స్‌ను కలిగిఉండటంతో శరీర ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్లాక్ పెప్పర్ వాడటంతో శరీరం పోషకాలను మెరుగ్గా సంగ్రహించే సామర్థ్యం లభిస్తుంది. ఇక దీంతో పాటు ఆరెంజ్ క్యారెట్ జింజర్ డీటాక్స్, లెమన్, కొత్తిమీర డీటాక్స్ డ్రింక్, తేనె నిమ్మరసం అల్లం టీ, కుకుంబర్ కివీ జ్యూస్ వంటి డీటాక్స్ డ్రింక్స్‌ను తీసుకుంటే వేసవిలో డీహైడ్రేషన్ బారినపడకుండా ఉండటంతో పాటు శరీరానికి అవసరమైన పోషకాలు కూడా లభిస్తాయని న్యూట్రిషనిస్ట్‌లు చెబుతున్నారు.



# ఆరోగ్య ప్రదాయిని నెయ్యి

మన పూర్వీకులు ఇష్టంగా ఆరగించిన నెయ్యిపై ఇప్పుడు మనలో చాలా మందికి అపోహలున్నాయి. నెయ్యిలో కొవ్వు పదార్ధాలు అధికంగా ఉంటాయని అందుకే నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతుం టారు. అయితే నెయ్యిలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్స్, ఆరోగ్యకర కొవ్వులు మెండుగా ఉంటాయని తాజా అధ్యయనం పేర్కొంది. నెయ్యి ప్రయోజనాల గురించి ప్రశాంత్ దేశాయ్ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరలవుతోంది. నెయ్యి ప్రపంచంలోనే ఉత్తమ ఫ్యాట్ అని ఈవీడియోలో చెప్పుకొచ్చారు. నెయ్యి కొవ్వును కరిగించే పదార్ధాలను కలిగిఉందని దేశాయ్ చెబుతున్నారు. మనం భగవంతుడికి అందించే ఏకైక కొవ్వు పదార్థం నెయ్యి మాత్రమేనని వివరించారు. అందుకే నెయ్యి తరతరాల నుంచి మనుగడలో ఉంటూ వస్తోందని స్టాన్‌ఫర్డ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన దేశాయ్ చెప్పుకొచ్చారు. నెయ్యితో హృద్రోగ ముప్పును నివారించడంతో పాటు మెదడు పనితీరు మెరుగవుతుందని, అధిక రక్తపోటునూ నియంత్రిస్తుందని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. శాస్త్ర పరంగా చూసినా నెయ్యిలో కొవ్వును కరిగించే అత్యంత శక్తివంతమైన కాంజుగేటెడ్ లైనోలిక్ యాసిడ్ (సీఎల్ఏ) పుష్కలంగా ఉంటుందని ముంబైకి చెందిన కన్సల్టెంట్ క్లినికల్ డైటీషియన్ పూజా షా భవే చెప్పుకొచ్చారు. పాలు, వెన్న, నెయ్యి, నూనె గింజలు, మాంసంలో సహజంగా లభించే సీఎల్ఏ ఉంటుందని అన్నారు. ఆవు నెయ్యిలో సీఎల్ఏ మరింత అధికంగా ఉంటుందని చెప్పారు. అయితే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకర కొవ్వులు అధికంగా ఉండే నెయ్యిని మితంగా తీసుకుంటేనే వాటి ప్రయోజనాలను అందిపుచ్చుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



# పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి






**ఇల్లందు, మే 8, ప్రజాజ్యోతి:** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్ట్ బిజెపిని ఓడించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, టి. శ్రీనివాస్, కె. గోవర్ధన్ లు పిలుపు నిచ్చారు. బుధవారం మహబూ బాబాద్ పార్లమెంటు అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణ గెలుపు కోసం ప్రభుత్వ వైద్యశాల వద్ద నుంచి గోవింద్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మతోన్మాద బిజెపి గత 10 సంవత్సరాల పాలనలో రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను కట్టబెట్టిందని ఆరోపిం చారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రజల మధ్య అనేక వైశమ్యాల్యను సృష్టించి రెచ్చ కొడుతుందని విమర్శించారు. నల్ల ధనాన్ని బయటకు తీసి పేద ప్రజలను ధనవంతులను చేస్తానని ప్రగల్భాలు పలికి మోసం చేసిందని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీని విస్మరించిందన్నారు. కాం గ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా దోపిడి వర్గాల కొమ్ము కాసేవేనని విమర్శిం చారు. 5 దశాబ్దాలుగా ప్రజా సమస్య ల పరిష్కారానికై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనేక ప్రజా పోరాటా లను నిర్వహించిందని, ఫారెస్టు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు సాధించిపెట్టిందని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతానికి సీతా రామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలా లను అందించాలని పోరాడు తుందని, ఈ క్రమంలో అనేకమంది విప్లవ నాయకులు, కార్యకర్తలు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన చరిత్ర న్యూడెమోక్రసీదే అన్నారు. ఇలాంటి విప్లవ పార్టీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీ కృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. అరుణోదయ కళా ప్రదర్శ నలు విశేషంగా ఆకట్టు కున్నాయి.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఎన్నికల ఏజెంట్ గౌని ఐలయ్య, కన్వీనర్ జడ సీతారామయ్య, కో-కన్వీనర్ బండారి ఐలయ్య, నాయ కులు తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, యాకన్న, పొడుగు నరసింహారావు, గౌని నాగేశ్వరరావు, అనురాధ, తోడేటి నాగేశ్వరరావు, డి.ప్రసాద్, నందగిరి వెంకటేశ్వర్లు, ఎండి. రాసుద్దీన్, ఎల్. విశ్వనాథం, పూనెం రంగన్న, కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, బచ్చలి సారన్న, బట్టు ప్రసాద్, జడ సత్యనారాయణ, బొగ్గరపు సంగయ్య, ముసలి సతీష్, వాంకుడోత్ సరోజిని, బొగ్గారపు వెంకన్న, యనగంటి చిరంజీవి, జోగ కాంతారావు, బానోత్ ఊక్ల, జనగం వాసు, వాంకుడోత్ మోతిలాల్, మోకాళ్ళ రమేష్, యదలపల్లి సత్యం, మోకాళ్ళ కృష్ణ, వీరమల్ల ఉమా, మోకాళ్ళ సుగుణ, కొండపల్లి శ్రీను, ఇరప రాజేష్, నోముల భానుచందర్, బత్తిని సత్యం, హర్ష, రామ్ చందర్, చింత నర్సింహా రావు, పూనెం కోటన్న, గొగ్గెల రాజు, అటికం శేఖర్, మాలు, జోగ కృష్ణ, మాంగ్య, పూనెం లక్ష్మీనారాయణ, సంతు, రజిత, కొప్పుల శ్రీనివాస్, రామిశెట్టి నరసింహారావు, డి.మోహన్ రావు, పల్లి సుధాకర్, మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**టేకులపల్లి, మే 8, ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బొమ్మనపల్లి, కారుకొండ రామవరం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్ ను బుధవారం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఎన్నికల దగ్గర పడ్డ తరుణం లో డబ్బు, మద్యం అక్రమ రవాణా చేస్తారని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎవరైనా చెక్ పోస్ట్ వద్ద సిబ్బందికి ఇబ్బందులు కలిగిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాహనాల తనిఖీలలో నిర్లక్ష్యంగా ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఎన్నికల ప్రచారం



**ఇల్లందు, మే 8, ప్రజాజ్యోతి:** పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో మహబూబాబాద్ బిఆర్ఎస్ యంపి అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ బుధవారం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో అబ్దుల్ నభి ఆధ్వర్యంలో ఇంటింటికి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరే పరిస్థితి లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు ఉండేవి కావని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జేకె శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, నాయకులు సిలివేరు సత్యనారాయణ, సర్ధార్, నీళ్లగొండ కిరణ్, మద్ది మల్లేష్, దనాల వాసు, నీలం రాజశేఖర్, పాలడుగు రాజశేఖర్, అనిఫా, చోటు, మాకూభి, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన సింగరేణి విద్యార్థి

**మణుగూరు రూరల్, మే 8, ప్రజాజ్యోతి** సింగరేణి పాఠశాలకు చెందిన ఉప్పుతల.. మానస పదవ తరగతి ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి పది పాయింట్ల కు పది పాయింట్లు సాధించి సింగరేణి పాఠశాల కీర్తిని చాటింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏరియా టి బి జి కె యస్ నాయకులు విద్యార్థిని నివాసానికి వెళ్లి అభినందించి శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఏస్ ఇన్ చార్జి నాగెల్లి మరియు రామ చారి, పవన్ కుమార్, నాగేశ్వర రావు, వినయ్ కుమార్, శ్రీనివాస్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తమిళి సై పర్యటనను జయప్రదం చేయండి



**ఇల్లందు, మే 8, ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ గెలుపు కోసం నిర్వహించనున్న ప్రచారంలో భాగంగా ఇల్లందుకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్, బిజెపి జాతీయ నాయకురాలు తమిళి సై సౌందర్య రాజన్ పర్యటనను జయప్రదం చేయాలని బిజెపి ఇల్లందు నియోజక వర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ గౌడ్ బుధవారం ప్రకటనలో కోరారు. గోవింద్ సెంటర్ నుంచి జగదాంబ సెంటర్ వరకు రోడ్ షో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ గరికపాటి మోహన్ రావు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. బిజెపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## బలరాం నాయక్ గెలుపుకై ముమ్మర ప్రచారం




**ఇల్లందు, మే 8, ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం బుధవారం కాంగ్రెస్ పార్టీ నేతలు మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత చూపడం జరిగిందని, ముఖ్యంగా అభివృద్ధి కోసం సహకరించ లేదని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలును ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవనాన్ని కొనసాగించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకుడు ఖాజా గౌస్ మోహినుద్దీన్, కాంగ్రెస్ నాయకులు మున్నా, అక్తర్, ఎల్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం



**ఇల్లందు, మే 8, ప్రజాజ్యోతి:** మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సూచనల మేరకు బుధవారం మున్సిపల్ పరిధి లోని 14, 16, 21, 24 వార్డులలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను ప్రజలకు వివరిస్తూ, ఓట్లను అభ్యర్థించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు చాలా వ్యత్యాసం ఉందని, నేటి కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలు, తాగు నీరు, సాగనీరు లేక ప్రజలు, రైతన్నలు పడుతున్న అవస్థలను తెలియజేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జేకే శ్రీనివాస్, వాంకుడోత్ తార, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్, నాయకులు సిలువేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, రాచపల్లి శ్రీను, గడ్డి శీను, చాంద్ పాషా, ఈదుల ముత్తయ్య, శనిగరపు శ్రీరామ్, కుక్క రాము, సుభాన్, స్వరూప, రేణుక, అనిత, సత్యవతి, ధనలక్ష్మి, సంగీత, గీతా బాయ్, శారద, భారతి, రాకేష్ పాల్గొన్నారు.



## బలరాం నాయక్ గెలుపుకై ప్రచారం



**ఇల్లందు, మే 8, ప్రజాజ్యోతి:**

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం బుధవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందని గుర్తు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. గత పది సంవత్సరాలుగా దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత చూపారని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్డీయే అభ్యర్థి గెలుపుకై టీడీపీ పార్టీ కృషి



**మణుగూరు, మే 8, ప్రజాజ్యోతి :**

పినపాక నియోజకవర్గం లో బిజెపి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి మద్దతు కోరారు . ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో ఉన్నందున తప్పకుండా ఎన్డీఏ అభ్యర్థి గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తాతా మాధవి లత, నియోజకవర్గ నాయకులు చందా మధు, మేదర మెట్ల శ్రీనివాసరావు, పసునూరి సీతమ్మ, కృష్ణ, ధర్మరాజు శంకర్, ఎం నాగేశ్వరరావు,విజయలక్ష్మి, శాంతమ్మ, బిజెపి నుండి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్వీనర్ పొన్నం బిక్షపతి, ఐలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, పినపాక ప్రభారి కృష్ణ వేణి నాయక్, చీకటి మహేష్ కోఆర్డినేటర్, చిర్రా సరస్వతి మహిళా మోర్చా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**బూర్గంపహాడ్, మే 8, ప్రజాజ్యోతి :**

బూర్గంపాడు మండలంలో నీ మోతే గ్రామపంచాయతీలో పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయకు ను గెలిపించాలని సిపిఐ సిపిఎం. టిడిపి కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం లో పాల్గొని మీ అమూల్యమైన ఓటు ముద్ర హస్తం గుర్తుకు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి.సిపిఎం జిల్లా నాయకులు నెల్లూరు నాగేశ్వరావు టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి చలపతిరావు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు టి చక్రవర్తి టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరు జగదీష్ రావు కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గంపూడికృష్ణారెడ్డి టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ మాదినేని నాగేశ్వరరావు ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండి సాజిదుయూత్ కాంగ్రెస్ పోతిరెడ్డిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. జిల్లా సీపీఐ నాయకులు పేరాల శ్రీనివాసరావు ఏవైఎఫ్ యూత్ నాయకులు జెహిరు టిడిపి నాయకులు కాకర్ల సత్యనారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలంలో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 8, ప్రజాజ్యోతి :**

ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్ కు సంబంధించిన విత్తనాలు మరియు ఎరువుల ఏర్పాటు ప్రణాళిక సంయుక్త సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా కావాల్సిన పత్తి, మొక్క జొన్న మరియు మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాల కొరత లేకుండా చూడాలని, పత్తి విత్తనాలను గరిష్ట అమ్మకం ధర 864 /- ప్యాకెట్ చొప్పున మాత్రమే అమ్మాలని ఆదేశించారు. నకిలీ విత్త నాలను అమ్మినట్లు తెలిస్తే సంబంధిత డీలర్లపై చట్టవరంగా చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. వ్యవసా యశాఖ అధికారులు నాణ్య మైన విత్తనాలను రైతులు సాగు చేసేలా రైతు వేదికలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే వానకాలంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, సాగు విస్తీర్ణం పెరుగుతుందని దానికి అనుగుణంగా విత్తనాలను ప్రణాళికా బద్ధంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మరి యు డీలర్లను ఆదేశించారు. జిల్లాలో పత్తి 2,16,625 ఎకరాలలో, మొక్క జొన్న 60 వేల రెండు వందల ఎకరా ల్లో మరియు మిరప 32 వేల 168 ఎకరాల్లో సాగు ప్రణాళిక ఉందని దానికి అనుగుణంగా విత్తనాలతో పాటు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. డీలర్లు విత్తనాలను అమ్మేట ప్పుడు రైతులకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు లూజుగా విత్తనాలను, గుడ్డ సంచుల్లో విత్తనాలను కొనుగోలు చేయరాదని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాల నమూ నాలను సేకరించి విశ్లేషణ ప్రకారం విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం లో చెరువులలో పూడిక తీసిన మట్టిని పంటచేలకు వాడుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అదికారి బాబురావు, జిల్లా ఉద్యాన మరి యు పట్టు పరిశ్రమల అధికారి సూర్య నారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా డివిజన్ స్థాయి వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, మరియు విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి : ఆర్. మధుసూదన్ రెడ్డి





**మణుగూర రూరల్, మే 8 ప్రజాజ్యోతి:**

ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్ట్ బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపిం చాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు, అశ్వాపురం, బూర్గం పాడు మండలాలలో కరపత్రాలు, గ్రూప్ మీటింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. మేము అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామిని ఇచ్చి, హామీని అమలు చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, ఉన్న ఉద్యోగాలనే పీకేస్తున్నారు అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాలు ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారాలను మోపింది అన్నారు. విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తెస్తే ఒక్కొక్కరి ఎకౌంట్లో 15 లక్షలు వేయవచ్చును అని చెప్పిన మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లదనాన్ని తేకపోగా విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, ఇలాంటి 28 మంది 10 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోతే నరేంద్ర మోడీ వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఒక్క విజయ్ మాల్యా తప్ప అందరూ గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారే అన్నారు. కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ జైళ్లలో నిర్బంధిస్తున్నారన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి కులాల మధ్య, మతాల మధ్య, తెగల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కులకు భంగం కలిగిస్తున్నారు అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మారుస్తామని బహటంగానే చెబుతున్నారని అన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం మతోన్మాద ఫాసిస్టు బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్న, బుచ్చి రాములు, మడకం. సతీష్, పాయం. వీర భద్రం, గోవిందు, కొర్సా. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జామాయిల్ పంటతో అధిక దిగుబడి



**టేకులపల్లి, మే 8, ప్రజాజ్యోతి:**

రైతులు జామెయిల్ పంట వేయడం వల్ల అధిక దిగుబడి వస్తుందని ఐటీసీ ఏరియా మేనేజర్ జితేందర్, మేనేజర్ రామారావులు సూచించారు. బుధవారం మండలంలోని కొప్పురాయి గ్రామంలో జరిగిన సమావేశంలో జరిగింది. 100 రోజులు పథకం ద్వారా మొక్కలు నాటితే వచ్చే పెట్టుబడి సహాయం, ఇతర గవర్నమెంట్ స్కీం కింద ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ పాపారావు, శ్రీను, ఆదర్శ రైతులు సుబ్బారావు, భూక్యా వెంకటేష్, ఈసాల దేవయ్య, ఈశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## పోలింగ్ సెంటర్‌ను పరిశీలించిన అధికారులు



**బూర్గంపహాడ్, మే 8, ప్రజాజ్యోతి :**

బూర్గంపాడు మండలం లోని పలు పోలింగ్ బూత్ సెంటర్లను పరిశీలించిన పోలింగ్ అధికారులు. సారపాక లోని సెంట్ తెరిసా స్కూలు బిపిఎల్ స్కూలు గ్రామపంచాయతీ పలు ప్రాంతాలు స్థానిక ఎమ్మార్వో ,ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ పంచాయతీ సెక్రెటరీసంయుక్తంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు మే 13వ తేదీన జరిగే ఎంపీ ఎన్నికల పనులు ఎంతవరకు జరుగుతున్నాయో ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు అధికారులకు తగిన సూచనలు చేశారు.

## సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి



**మణుగూరు రూరల్, మే 8, ప్రజాజ్యోతి:**

డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన సంక్షేమ అధికారులు డిపార్ట్మెంట్ల మినిస్ట్రియల్ స్టాఫ్ తో జిఎం కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్ మాట్లాడుతూ సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతయుతమైనవని ఉద్యోగులు జీతభత్యాలు చెల్లింపు ప్రక్రియలో సంబంధిత సమస్యల పరిష్కరించడంలో అలాగే అర్హత గల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీల అమలుకు పాటించవలసిన నియమనిబంధనలు తెలియజేస్తూ నిర్ణీత కాలవ్యవధిలో ఉద్యోగులకు సంబంధించిన టైం అండ్ క్యాడర్ స్కీం ప్రమోషన్ పాలసీలు పద్ధతుల గురించి సమీక్షించి ఆక్టివిటీల్లో సమర్థవంతంగా నిర్వహణకై, ఉద్యోగుల ఇతర సమస్యల సత్వర పరిష్కారానికి తగు సూచనలు చేస్తూ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యోగ రాకుండా పదవి విరమణ బెనిఫిట్స్ సిఎంపిఎఫ్, పెన్షన్, గ్రాడ్యూటీ అదే విధంగా హెచ్ బి ఎల్ ఐ ఆర్ ఎస్/సిపిఆర్ఎంఎస్ క్లైమ్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలంలో క్లియర్ చేయాలన్నారు. అదేవిధంగా భవిష్యత్తు సౌలభ్యంకు ఉద్యోగులందరి వ్యక్తిగత ఫ్యామిలీ ఫోటోలను ఎస్ఏపి నందు భద్రపరచడానికి సకాలంలో సంబంధిత సంక్షేమ అధికారి కి అందజేయవలసిందిగా ఉద్యోగులలో అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా గైహాసరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించి విధులకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలన్నారు. ఫస్ట్ పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఒకరు డిప్యూటీ పర్సనల్ మేనేజర్ సీనియర్ పర్సనల్ అధికారులు మరింత నిబద్ధత పనిచేస్తూ ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పారదర్శకంగా తమ వంతు సేవలు అందిం చాలని తెలియజేశారు. ఈ సమావేశంలో డివైస్ పీఎం అవినాష్ సీనియర్ పిఓలు ఎస్ శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, డిప్యూటీ సూపర్డెంట్ మధు, గురు ప్రసాద్ ఇతర మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి



**ములకలపల్లి, మే 8, ప్రజాజ్యోతి:**

మతోన్మాద బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురామారెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం పాలొని మాట్లాడారు. అనేక వాగ్దానాలు చేసి గత తొమ్మిది సంవత్సరాలు గా దేశంలో అదికారంలోఉన్న బిజెపి ప్రజాసమస్యలు గాలికి వదిలేసి సంపన్న వర్గాల జపం చేస్తూ, దేశంలో పేదరికాన్ని పెంచి పోషించిందన్నారు. మనుపెన్నడూలేనంతగా సగటు పేదవాడి ఆర్థిక పరిస్థితి దిగజారి పోయిందని, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంటే, భారత దేశం వెలిగి పోతుందని బిజెపి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉండటం కోసం పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తూ వారు ఎన్నికల బాండ్ల రూపంలో ఇచ్చే లక్షల కోట్ల రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపించారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలోకి వెళ్తుందని అన్నారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా అమలు జరగాలంటే ఇండియా కూటమి నుండి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి రామసహాయం రఘురామారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో పార్టీ శ్రేణులు అగ్రభాగంలో ఉండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె పుల్లయ్య, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయ కులు పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, వి రవికుమార్, రావు జా, వీరస్వామి, ఆదినారాయణ, రాంమూర్తి సారయ్య, లక్మినర్సయ్య తిరుపతమ్మ, వెంకటేశ్వర్లు, వెంకట నర్సమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్

**- బీఆర్ఎస్ అంటే భరోసా - సంక్షేమం**
**అపర భగీరథుడు కేసీఆర్**
**- జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**



**బూర్గంపహాడ్, మే 8, ప్రజాజ్యోతి:**

బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో పినపాక మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా. బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత ఉపాధి హామీ పను లు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవితని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ బిఆంఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే భ్రష్టు పట్టించిందని ఆమె అన్నారు. తెలంగాణ హక్కులను కాపాడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె అన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం కావడంతో ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆమె అన్నారు రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగింది అన్నారు. ప్రజలు మరోసారి మోసపోకుండా బిఆర్ఎస్ కు మద్దతు పలకలన్నారు, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు కాపాడడం కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు సమృద్ధిగా సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందిని సాగునీరు కరెంటు వంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు, మనకోసం మన రాష్ట్రం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు, ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో మొరంపల్లి బంజర బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కైపు ఖగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల పెద్ద వీర్రాజు, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి, కామసాని వెంకటేశ్వర్లు, బండారు సోమయ్య, మాజీ వార్డ్ నెంబర్ లు కామిరెడ్డి పద్మ,మేడం విజయలక్ష్మి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 13వ వార్డులో ఎన్నికల ప్రచారం






**ఇల్లందు, మే 8, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ బిఆర్ఎస్ యంపి అభ్యర్థి మాలో కవిత గెలుపు కోసం బుధవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కౌన్సిలర్ కడకంచి పద్మ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ అభ్యర్థి కవితను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కడకంచి వీరస్వామి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్థావరాలపై పోలీసుల దాడులు



**భద్రాచలం, మే 8, ప్రజా జ్యోతి:**



భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ సమీపంలో రాజ వీధిలోని చిన్న జీయర్ స్వామి మఠం ఎదురుగా అక్రమ మద్యాన్ని నిల్వ చేసి మద్యం ప్రియులకు అధిక రేట్లకు విక్రయిస్తున్న వారిపై భద్రాచలం పట్టణ ఎస్సైలు విజయలక్ష్మి , పివిఎన్ రావుల బృందం ఆకస్మిక దాడి చేసి 22వేల రూపాయల విలువచేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఇటీవల ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు భద్రాచలం పట్టణ పోలీసులు బెల్ట్ షాపులపై దాడులు చేస్తూ, పెద్ద ఎత్తున మద్యాన్ని స్వాధీనం చేసుకుంటూ కేసులు నమోదు చేస్తున్న తరుణంలో బెల్ట్ దారులు వారి షాపులను మూసివేసి, తమ గృహాల్లోనే విక్రయాలు కొనసాగిస్తున్నారు. బెల్ట్ షాపు దారులు మద్యాన్ని విక్రయించ కపోతే ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న సిండికేట్ దారులకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని భావించిన అక్రమార్కులు ఇండ్ల వద్ద నుంచి వ్యాపారాలకు తెర లేపారు. దీనిని నిరోధించేందుకు భద్రాచలం పట్టణ పోలీసులు పక్కా ప్రణాళికతో సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు.

## హత్యకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**మణుగూరు క్రైమ్, మే 8, ప్రజాజ్యోతి**

గత ఆదివారం 5వ తేదీన పీకే వన్ సెంటర్ విట్టల్ రావు నగర్ కు చెందిన గూగుల్ మురళీకృష్ణ అనే వ్యక్తిని చంపాలని కత్తితో దాడి చేసి పొడిచిన కుర్రం నాగేశ్వరరావు అనే వ్యక్తిని బుధవారం అరెస్టు చేసినట్లు సబ్ డివిజ నల్ పోలీస్ అధికారి వి.రవీందర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. అతను హత్య చేయడానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని అనంతరం రిమాండ్ నిమిత్తం మణుగూరు కోర్టు నందు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు